నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
18 సెప్టెంబర్ 2024
పేజీలు 8


నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# మాస్టర్స్‌లో ప్రవేశాల కోసం జామ్



## జామ్-2025

- రెండు దశాబ్దాలుగా పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష 'జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్'. ఈ ప్రవేశ పరీక్షల్లో వచ్చిన స్కోర్ ఆధారంగా దేశంలోని 22 ఐఐటీలతోపాటు బెంగళూరులోని ఐఐఎస్సీ, ఎన్ఐటీ, ఐసర్ (భోపాల్, పుణె), ఐఐపీఈ ఇతర కేంద్ర విద్యాసంస్థల్లో మాస్టర్స్/పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈసారి జామ్ పరీక్షను ఐఐటీ ఢిల్లీ నిర్వహిస్తుంది.

## ప్రవేశాలు కల్పించే కోర్సులు

- ఎమ్మెస్సీ
- ఎమ్మెస్సీ (టెక్నాలజీ)
- ఎంఎస్ (రీసెర్చ్)
- ఎమ్మెస్సీ-ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ
- జాయింట్ ఎమ్మెస్సీ- పీహెచ్‌డీ
- ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ డ్యూయల్ డిగ్రీ

## జామ్ టెస్ట్ పేపర్స్

- బయోటెక్నాలజీ (బీటీ)
- కెమిస్ట్రీ (సీవై)
- ఎకనామిక్స్ (ఈఎన్)
- జియాలజీ (జీజీ)
- మ్యాథమెటిక్స్ (ఎంఏ)
- మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్ (ఎంఎస్)
- ఫిజిక్స్ (పీహెచ్)

**అర్హతలు**

- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులు లేదా తత్సమానమైన సీజీపీఏ వచ్చి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.



**దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో మాస్టర్స్ చేయాలనుకుంటున్నారా? అయితే ఈ నోటిఫికేషన్ మీ కోసమే. పరిశోధనకు నెలవులైన ఐఐటీల్లో పీహెచ్‌డీ చేయాలనుకుంటున్నారా..? ఐఐటీల్లో చదవాలన్న కల నెరవేర్చుకోవాలనుకునే వారందరికో అపూర్వ అవకాశం. ఐఐటీలు, ఐఐఎస్సీ, ఐసర్, ఎన్ఐటీ వంటి ఇతర ప్రఖ్యాత విద్యా సంస్థల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'జామ్'-2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

**పరీక్ష విధానం:**

- దీన్ని ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి 3 గంటలు
- పరీక్షను ఇంగ్లిష్ మీడియంలో మాత్రమే నిర్వహిస్తారు.
- 60 ప్రశ్నలు - 100 మార్కులు
- పరీక్ష పేపర్ మూడు సెక్షన్లుగా ఉంటుంది. ఏ, బీ, సీ. అన్ని సెక్షన్లు తప్పనిసరిగా రాయాలి.

సెక్షన్ ఏ: 30 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. వీటిలో 10 ప్రశ్నలు ఒక్కమార్కువి. మిగిలిన 20 ప్రశ్నలకు ఒక్కోదానికి రెండు మార్కులు.

సెక్షన్ బీ: 10 మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

సెక్షన్ సీ: 20 న్యూమరికల్ ఆన్సర్ టైప్ ప్రశ్నలు. వీటిలో పది ప్రశ్నలకు ఒక్కొక్కమార్కు. మిగిలిన 10 ప్రశ్నలకు రెండు మార్కుల చొప్పున ఇస్తారు. ఈ ప్రశ్నలకు జవాబులు వాస్తవసంఖ్యలు. కంప్యూటర్‌లోని వర్చువల్ న్యూమరిక్ కీప్యాడ్ ద్వారా జవాబులు రాయాలి.

**నోట్:** జామ్‌లో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. సెక్షన్-ఏలో 1 మార్కు ప్రశ్నకు తప్పు జవాబు గుర్తిస్తే 1/3 మార్కులు కోత విధిస్తారు. రెండు మార్కుల ప్రశ్నలకు తప్పు జవాబు రాస్తే 2/3 మార్కులు తగ్గిస్తారు.

JAM 2025
IIT DELHI

సెక్షన్-బీ, సీలో నెగెటివ్ మార్కింగ్ విధానం లేదు. నోట్: అభ్యర్థులు ఒకటి లేదా రెండు పేపర్లు ఎంచుకోవచ్చు. అయితే నిర్దేశిత విధానంలో ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. అంటే రెండు సెషన్స్‌లో జరిగే ఈ పరీక్షలో సెషన్-1 లేదా సెషన్-2లో ఒక పేపర్ ఎంచుకోవచ్చు.

- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు

**నోట్:** జామ్ రాయడానికి అభ్యర్థులకు ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు

- జామ్ పరీక్షను ఎన్నిసార్లయినా రాసుకోవచ్చు
- రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు- హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం

**ముఖ్యతేదీలు**

OCTOBER 2024
11

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** అక్టోబర్ 11
**పరీక్ష తేదీ:** 2025, ఫిబ్రవరి 2
**పరీక్ష ఫలితాల వెల్లడి:** మార్చి 19
**వెబ్‌సైట్:** https://jam2025.iitd.ac.in